గోలకొండ పత్రిక

102764

వారానికి రెండుసార్లు, సోమ, గురువారములందు వెలువడు ఆంధ్ర జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కను ● తారణ సం శ్రావణ బ ౭ ● ౧౯౪౪, గురువారము ● సంచిక ౬౮

బ్రిటీషు దళాలు ఓర్ని దాటినవి

అండను, ఆగస్టు ౨.

"పశ్చిమ రంగము నుండు దాడుల యందు యుద్ధం మహోన్నత పరిస్థితిలో పడగలదని నా అభిప్రాయ" మని ఒక ప్రఖ్యాత బ్రిటిష్ సేనాని ఇవాళ రాత్రి అండనులో "రాయిటర్" ప్రత్యేక విలేఖరి [illegible]

ఆ విలేఖరి ఇంకా ఇలా తెలుపుతున్నారు: మిత్రసేనలు జర్మని ఆక్రమిత స్థానాలవద్ద ఘోరసమరం జరుగుతూ ఉన్నది. రాముల్స్ సమయం సమీపించుచున్నది. నార్మండీరంగంలో మిత్రసేనల ప్రయోగకరమైన ఆక్రమణ పూర్వం అండన్‌లో తెలియవచ్చిన స్థానాలకు చాలా దూరం పోయినవి.

"మరణం లెక్కచేయకుండా బ్రిటిషు సేనలు ఓర్ని నదిని దాటి ప్రతిఘటనను నిర్మూలించి, దక్షిణంగా పురోగమిస్తున్నవి. శత్రువుల దళాలు నాశనమవుతున్నవి. [illegible]

[illegible] అమెరికన్ దళాలు [illegible] పశ్చిమ దిక్కుగా స్థానాలు [illegible]

"నార్మండీలో ౩౫ జర్మను డివిజనులున్నవి. ఇందులో ౧౫ డివిజనులు సంపూర్ణంగా ధ్వంసం చేయబడినవి. మిగిలిన ౨౦ డివిజనులలో అమెరికన్ రంగంలో ౧౧ డివిజనులు, బ్రిటిష్ కెనడియన్ రంగంలో ౧౧ డివిజనులు ఉన్నవి. వీటిలో ఆయుధ సాధన డివిజనులు బ్రిటిష్ రంగంలోను, మూడు అమెరికన్ రంగంలోను ఉన్నట్లు తోస్తున్నది.

"ఏది ఎలాఉన్నా, జర్మనులు తీరస్థానాల కోసం తీవ్రప్రతిఘటన సాగించడానికి నిశ్చయించినట్లు అవగతమవుతున్నది. జర్మనులు దక్షిణ స్థానాల దిశ సంపాదించుకుంటూ మార్గాలను విధ్వంసం చేస్తున్నారు.

"బ్రిటిషువారి కేవలము కాల్పుల వల్ల నాశనాల దృశ్యమంతో శత్రువు పెద్దదెబ్బ తిన్నట్లున్నది.

"బ్రిటిషువారు మిత్రబలాలు ముందుకుపోయినచో, జర్మనులు తమ నాశాయుద్ధకళ్యాణాన్ని పూర్తిగా మార్చుకోవలసివుంటుంది. బ్రిటిషువారియొక్క సహాయంతో సమీకరించి ముందుకుపోవడంవల్ల, వీటినన్నిటిని శత్రువునాశకా యుద్ధకళ్యాణాన్ని పూర్తిగా తారుమారు చేస్తుంది.

నైరృతి పసిఫిక్ రంగం —

న్యూగినీలో అమెరికన్ సేనల ముట్టడులు

అండను, ఆగస్టు ౭

బ్రిటిష్ న్యూగినీలోని వివాక్ నది దగ్గర జపాను దళాల ప్రధాన సరఫరా మార్గాన్ని అమెరికన్ దళాలు తెగగొట్టివేసినవని జెనరల్ మెకార్థర్ సేనాని ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

ఈ దళాలవల్ల అప్పగించబడుతున్నాయి. శత్రుబలాలకు ఇతర దళాలతో సంబంధం లేకుండా [illegible]

మిత్రవిమానాలు శనివారంనాడు [illegible] పై దాడిచేసినవి, ౧౫౦౦ టన్నుల శత్రుసామగ్రి నాశనము చేసినవి, [illegible]

యాప్ దీవిపై శుక్ర, శనివారాలలో అమెరికన్ విమానాలు దాడిచేసి ౩౩ టన్నుల బాంబులు వేసినవి.

శనివారంనాడు పాలా, [illegible] పై దాడి జరిపినవి.

[illegible] దగ్గర ఎగురుతున్నప్పుడు జపాను దళాలు [illegible] సమయంలో అమెరికన్ [illegible] దగ్గర [illegible]

శత్రువుల చుట్టుముట్టినవి ఈ చర్యలవల్ల శత్రు ప్రధానకోస్తా సరఫరామార్గాలు తెగిపోయినవి. ఈ చర్యలో అమెరికన్ సైనికులు మిక్కిలి శ్రద్ధగా సన్నద్ధులైనారు.

ప్రతిరోజు రాత్రిపోరాటం మార్గాలపైన మిత్రవిమానాలు ౨౦,౦౦౦ మంది శత్రుసైనికులపై బాంబులువేసి చికాకు కలిగిస్తున్నవి.

మధ్య పసిఫిక్ రంగం —

గ్వాందీవిలో అమెరికన్ దళాల పురోగమనం

వాషింగ్టన్, ఆగస్టు ౫

గ్వాందీవి ఉత్తరభాగంలో అరుదైన ప్రాంతాలు ఆక్రమించుతూ పురోగమించు సాగింది. జపాను దళాలను తరుమకొట్టినవని అడ్మిరల్ నిమిట్జ్ ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

ఆ ప్రకటన ఇంకా ఇలా తెలుపుతున్నది.

గ్వాం తూర్పు కోస్తామీదుగా కొన్ని దళాలు ఉత్తరదిశగా మూడు మైళ్ళు పురోగమించినవి.

పశ్చిమకోస్తా వెంట అమెరికన్ దళాలు ఉత్తరదిశగా పురోగమించినవి.

అమెరికన్ శ్రేణులలో ౨౨,౦౦౦ మంది జాపనీసు సైనికులు [illegible]

అమెరికన్ విమానాలు గురువారంనాడు ట్రక్ దీవిపై ౫౦ టన్నుల బాంబులు వేసినవి. [illegible] విమానాలు మార్షల్ దీవులసమూహం లోని వోట్జీపై ౫౫ టన్నుల బాంబులు వేసినవి.

రష్యా రంగము

రష్యాసేనలు ముందుకుసాగిపోతున్నవి. తూర్పు ప్రష్యాలో కొత్త ప్రమాదాన్ని తెచ్చిపెట్టినవి. అంటే రెండుదిక్కులనుండి ఎర్రసైన్యాలు ఒత్తిడి చేస్తున్నవి. ఆ ఫలితంగా దక్షిణదిశ సరిహద్దును ౩౦ మైళ్ళవరకు రష్యాసైన్యాలు దాటి వచ్చినవి.

ఇట్లు చూరాలో ప్రాంతంలో సోవియట్ సైన్యాలు [illegible] నగరము

[illegible] వార్సా నగరము [illegible] రష్యాసైన్యాలు అటువైపు పురోగమనం చేయుచున్నవి. పోలిష్ సైన్యాలు సాహసంతో పోరాడుచున్నవి. [illegible] వార్సాకు దక్షిణాన (౧౨౦) మైళ్ళు [illegible] ౩౦ మైళ్ళ దూరం [illegible] రష్యాసైన్యాలు [illegible] జర్మనీపై [illegible] చెప్పుచున్నారు. జర్మనీ [illegible] గురించి చెప్పడమే ఇందులో విశేషము.

రోంరంగము

రాజధాని అనుసరించి ఇంతలో అంటే గత ౨౪ గంటలలో రోంరంగంలో గస్తీ చర్యలు మాత్రం జరిగినవి. యూగోస్లావియా ప్రజల ప్రతిఘటన సైన్యాలు [illegible] వెలుపల [illegible] ప్రవేశించి [illegible] తలపరుచుకున్నవి.

అస్సాం బర్మారంగము

మిత్రసైన్యాలు ముందుకు సాగుతున్నవి. జపానీయులు వెనక్కి తిరుగుతున్నారు. [illegible] సైన్యం యూనిట్లను దాటుతున్నవి. [illegible] బర్మాలోపలికి [illegible] దొరకటంలేదు. [illegible] జపానీయులు [illegible] తెలుస్తున్నది. [illegible] సామగ్రితో [illegible] మిత్రసైనికులు [illegible] వశపరచుకున్నారు.

ఇక చిద్వాం సంగతి చిన్న పోరాటం సాగుతున్నది. [illegible] సైన్యదళాలు [illegible] దళాలు [illegible] శత్రు [illegible] చేస్తున్నారు. [illegible]

పగటిదోపిడి

పట్నాలో సింగార స్టేషనులోని (౪౦) మంది ఆయుధాలతో వచ్చి ఒక జాగీర్దారుని దోచుకొని పోయిరి.

తుర్కీ జర్మనీతో సంబంధం వదులుకున్నది

అండను, ఆగస్టు ౨

జాతీయ శాసనసభలో ప్రసంగిస్తూ ప్రధాని సిరాజోగ్లు ఈ రోజు జర్మనీతో ఆర్థిక రాజకీయ సంబంధాలను వదులుకోవాలని బ్రిటన్ తుర్కీని కోరినవి. అందుకు బదులుగా ఆర్థిక సహాయాన్ని చేయుటయేగాక యుద్ధ సామగ్రిని సరఫరా చేయదలచినదని తుర్కీ బ్రిటన్ను కోరింది. ఈకోరిక అంగీకరించబడ్డది. అయితే ఈ నిర్ణయంవల్ల తుర్కీ యుద్ధం లోనికి దిగిందని అనుకోవడానికి వీల్లేదు అని అన్నారు.

తుర్కీనుంచి జర్మనులు వెళ్లిపోతున్నారు ఇదివరకే ౧౫౦౦ మంది వెళ్లినట్లు వార్తలు వచ్చినవి. [illegible] జర్మనులు దేశంలో ఉండుటకు తుర్కీ అంగీకరించదని తెలుస్తున్నది.

చైనాయుద్ధరంగం

హాంగ్‌కాంగ్‌పై అటో ఇటో తేలే ముట్టడి

జాపనీస్ భూతల్ల విమానదళాల చర్య

అండను, ఆగస్టు —

కాంటన్ హాంకౌ రైలు మార్గంలోని హాంగ్యాంగ్ పై జాపనీస్ భూతల విమానదళాలు అటో ఇటో తేల్చేందుకు పెద్దముట్టడి జరుపుతున్నట్లు జపానీస్ న్యూస్ ఏజన్సీ ఇవాళ ప్రకటించింది.

[illegible] శత్రువు [illegible] ముట్టడిస్తున్న [illegible] ప్రదేశములో సైన్యాలలోని అమెరికన్ విమానాలు [illegible] నగరంపై [illegible]

హాంగ్యాంగ్ నగరంలో [illegible] జపాను సైన్యముచే చుట్టుముట్టబడిన చైనాసైనికులు ౨౦,౦౦౦ మంది.

టింగ్‌చంగ్‌లో శత్రు రక్షణాల ఆక్రమణ

చుంగ్‌కింగ్, ఆగస్టు ౬

టింగ్ చంగ్ నగరములో [illegible] జాపనీస్ రక్షణలను చైనీస్ దళాలు ఆక్రమించుకొన్నట్లు తెలుస్తున్నది.

టింగుచంగు మిచ్చినాకు ఆగ్నేయముగా ౫౦ మైళ్ళ దూరాన ఉన్నది.

"క్విట్ ఇండియా"

లండనులోని భారత స్వాతంత్ర్య సంఘ కార్యదర్శి మిస్టర్ ఫెన్నర్ బ్రాక్వేగారు హైడ్‌పార్కులో 'క్విట్ ఇండియా' రెండవ వార్షికోత్సవము వైభవముగా చేయబడునని, అందు కాంగ్రెసు నాయకులను రాజకీయ బంధితులను ఎట్టిషరతులు లేకుండా వెంటనే విడుదల చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు గావింపబడునని, ప్రకటించుచున్నారు.

తారణ సం॥ శ్రావణ బ॥ 2 గురు...

హిందూశాస్త్ర సంస్కారము

హిందూధర్మశాస్త్రము లో న్యాయస్థానములందు పరిష్కరింపబడిన మేరకు ఇంతవరకే చాలా మార్పులు కలిగినవి. ఆ మార్పులను గురించి యిదివరలో రెండు మూడు మారులు వివరించియున్నాము. మరల వాటినిచ్చట పేర్కొనుట అనవసరము.

అయితే మార్పు లింతటితో ఆగలేదు. ఒక్కొక్క మండలములో ఒక్కొకవిధమగు నిర్ణయ మేర్పడినది. ఒక దత్తువిషయములో ఒక్క మండలములో నున్నట్లుగా ఇంకొక మండలములో కానరాదు. అంతేకాదు ఒక్కొక్క మండలములోనే శూద్రుల కొకవిధము తదితరుల కొకవిధమునునైన దత్తపద్ధతి నిర్ణయించినారు. హిందూరాజులు పరిపాలించే సంస్థానాలలో అనగా మైసూరు, ఇందూరు, తిరువాన్కూరు, బరోడా, గ్వాలియరువంటి సంస్థానాలలో మరికొన్ని కొత్తకొత్త శాసనాలు చేసి హిందూ ధర్మశాస్త్రములో చాలా గొప్పమార్పులు చేసినారు.

ఇది యిట్లుండగా ఢిల్లీ శాసన సభలో హిందూ ధర్మశాస్త్రమునకు ఒక నిర్ణయము (కోడ్) ఉండుట అవసరమనియు, వైవిధ్యమును వీలైనంతవరకు తొలగించవలెననియు, ఆధునికావసరములకు సరిపోవునట్టి మార్పులు కావలెననియు చర్చలు జరిగి తుదకు సర్. బి. యన్. రావుగారి అధ్యక్షతలో ఒక కమిటీని ఏర్పాటు చేసిరి. ఆకమిటీ పని పూర్తి చేసినది. దాని నిర్ణయములను ప్రచురించినది. అందు ముఖ్యముగా వారసత్వములో, దత్తకములో, వివాహములో మార్పులు చేసినారు.

దత్తకములో ఒకటిమాత్రమే నిలిపి తక్కినద్వ్యాముష్యాయణము, కృత్రిమము ఇల్లటము మొదలైనవన్నియు కొట్టివేసినారు. కాని ఈ విషయములో వారు శాస్త్ర పొరపాటు చేసినారు- ఒకనికి ఒకే కూతురుండిన వాడా కూతురును వేరే యింటికిచ్చి తన ఆస్తిని అనుభవించుటకొక ఆపాధభూతిని తెచ్చుకొనవలసిన దేనా? దత్తకాలలో అన్నిటిని తొలగించి వేసినను ఇల్లటమును మాత్రము తప్పకుండా ఉంచవలెను.

ఇక వివాహాలలో వారీ క్రింది మార్పులు చేసినారు. స్త్రీ పురుషులు కిరువురికిన్నీ వివాహకాలమందు మరొక జోడు ఉండరాదు. అనగా భర్తకల స్త్రీకాని, భార్యగల భర్త కాని మరొకరిని పెండ్లాడుటకు వీలులేదు. పెండ్లికాలములో వధూవరులు పిచ్చివారు కాని జడులు కానీ అయియుండరాదు, భర్తను అసహ్యకరమగు అంటుజాడ్య ముండిన లేక ఒక ఉంపుడుకత్తె నుంచుకొనిన లేక హిందూమతమును వదలిన లేక క్రూరుడై వర్తించిన లేక భార్యను విడనాడి పిలుచుకొని పోషించని భార్య వేరే యుండి భర్తనుండి ప్రత్యేకముగా భరణమును కోరవచ్చును. ఇదిమంచిమార్పు. ప్రత్యంశములోను మేమేకీభవిస్తాము. ఈ కాలములోకూడా చాలా మంది భర్తలు పుస్తె కట్టిన [illegible]నుండి మే భార్యను [illegible] చూస్తూ ఆమె మీద హిరణ్యకశిపులవలె వర్తింతురు. ఏమాత్రమైనా ఎదురుమాట్లితే వెళ్ళిపో అని గెంటివేసి భార్యను పిలుచుకొనిపోక భష్మించుకొని [illegible]. ఇట్టి మూర్ఖులకు మంచిశాస్తి కావలెను. భార్యను ఏ తీవ్ర కారణము లేకుండా భర్త వదలివేస్తే భార్యకు మొదటిపెండ్లి ఖర్చులనష్టం భర్త చేయిప్పించి ఆమెను విడాకులుపొంది రెండవపెండ్లి చేసుకొను అధికారమిస్తే తల తిరిగిన మహిషస్వరూపులగు అట్టి భర్తలకు చక్కని శిక్షయిచ్చుట యగును,

విడాకులను పొందుటకు భార్యాభర్తలకీ క్రింది కారణములబట్టి అధికారమిచ్చుచున్నారు. భర్త నపుంసకుడైనచో, దంపతులు ఉన్మాదజడులైనచో భర్తకు ఒకభార్య భార్యకొక భర్త ఇదివరకే యుండినచో విడాకుల [illegible] కలుగును.

పరాశర స్మృతిలో ఇట్లు శాసించి యుండిరి:—

నష్టే మృతే ప్రవ్రజితే క్లీబే చ పతితే పతౌ
పంచస్వాపత్సు నారీణాం పతిరన్యో విధీయతే॥

ఇందు క్లీబత్వము భర్తకున్న భార్యకు పునర్వివాహాధికారమున్నదనియు ప్రవాసమందు కొన్ని సంవత్సరాలుండి జాడ తెలియకపోతే మతాంతరుడైతేకూడా భార్యకు రెండవ వివాహము చెల్లునని పరాశరుడు శాసించెను. కాని సనాతనులు అనువర్గమువారు ఈ శ్లోకాన్ని కూడా పాటించరు. హిందూ సంఘములో ఇప్పుడు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులలో విడాకులులేవు. కాని ఈ మూడువర్గాల సంఖ్య నూటికి 15 వంతున కూడాలేదు. మిగిలినది శూద్రజాతి అనబడునట్టిది. అందు కొద్దిపాటి పై వర్గాలలో తప్ప తక్కిన వర్గాలన్నింటిలోను విడాకుల ఆచారమున్నది. మన తెనుగుదేశములో కమ్మ, రెడ్డి, వెలమ వంటి అగ్రజాతుల తెగలలోనే విడాకులులేనిది తక్కినవన్ని తెగలలోనో విడాకుల ఆచారమున్నది. అనగా శూద్రులలో ప్రతి నూటికి 10 మందిలోనో విడాకుల ఆచారములేదు ఈలెక్క చొప్పున మొత్తము హిందువులలో నూటికి 85 మంది విడాకులను పాటించుచున్నారు. మిగత 15నుండి కే ఈశాసనం వర్తించును కాని ఈ 15 మందిలో ఏవర్గమైనా అధిక సంఖ్యలో తమకు విడాకులు వద్దని కోరవచ్చును కాని రెడ్డి వెలమ [illegible]వంటివారు మాత్రమే సంస్కార విముఖులు కారు వారిలో బహుళసంఖ్యాకులు న్యాయమైన పై కారణాలలో విడాకుల శాసనమును కోరుదురు ఒక స్త్రీ భర్త పురుషుడైతే ఆమెకు విడాకు లిప్పించకుండా ఆ వ్యవహారమునకు ఆయుననిచ్చి అట్టి సంఘమెట్లు సాధించును. ఒక హిందువు ముసల్మానో లేక క్రైస్తవో అయితే వాని భార్యకూడా ముసల్మానో క్రైస్తవో కావలసినదేనా? శాస్త్ర సనాతనులు ఆలోచించి ప్రత్యుత్తర మియవలెను.

ఒకదుష్టక్షత్రియుడు [illegible]పెఅలిగి వారివద్ద తేరతేరగా సిగ్గువచ్చి ద్రవ్యార్జన [illegible] [illegible]నీచోద్దేశముతో భార్యను వదలి పెట్టితే లేక [illegible] చేసుకుంటే భార్యగతేమి కావలెను. మొండిభర్తకై ఏడుస్తూ భార్యలు తలిదండ్రులు యింటిలో ఆడపాపగా నుండుమందురా లేక వీతైన వృత్తిని ప్రారంభించమందురా? సెలవియ్యగలరు!

పూర్వకాలములో మన పతివ్రతల మహిమ చాలా ఉండెనట! ఒకతె చచ్చినమగని యమునివద్ద సాధించి తెచ్చుకొనెనట! ఒకతె సూర్యభగవానుని ఖబర్దార్ నీవు కదిలితే నీతల వండు పగులుతుంది అని శాసించిపిలబెట్టెనట!! మున్నూరేండ్ల నాడుకూడా అందరూ చూస్తూండగా ఒకామె విమానమెక్కి చక్కగా వైకుంఠానికి పోయెనట!!! ఆ ధర్మకాలము ఇంగ్లీషు ప్రభువులు వచ్చిన తర్వాతనే మాయమైనదో యేమో? మొత్తాని కిప్పుడు పతివ్రతలకు మహాత్మ్యములేదు. కాన విడాకులు పై కారణాలలో స్త్రీలు కోరితే యివ్వవలెను.

బ్రిటిషు ఇండియాలో అయ్యే హిందూ శాసనాలు దేశీ సంస్థానాల కన్నింటికిన్నీ వర్తించేటట్లు చేయవలెనని వైస్రాయిగారికి మొరలు పంపవలెను. లేకుంటే విక్టోరియా కాలపు మాహైదరాబాదు శాసనసభలో హిందూ శాస్త్రములో మార్పులు ఈ శతాబ్దములో కానేరవు

శ్రీకృష్ణ జన్మాష్టమి

నిజాంరాష్ట్ర యాదవ యువజన సంఘవార్షికోత్సవము.

రాజా ప్రతాపగీర్జీ కోటీపల్లాను బజార్ శ్రీ-జి-బాలయ్య, యాదవగారి అధ్యక్షతతో జరుగును.

శుక్రవారము 11-8-44 ఉదయము 7 గంటలకు జననము రాత్రి 8 గంటలకు భజన ఉపన్యాసములు. శనివారము 12-8-44 పగలు 3 గంటలకు శకటప్రదర్శనము- ఆదివారము-రాత్రి 9 గంటలనుండి సంగీత సభజరుగును ధర్మప్రేమ సజ్జనులు సమయమునకు రాగలరని ప్రార్థన.

మంత్రి

కే వెంకటేష్ యాదవ బి. ఏ.

సంచార గ్రంథాలయము

నావన గౌలిగూడెము (చమన్) లోవున్న వాసవి గ్రంథాలయము సంచార గ్రంథాలయము గా మార్చబడినదని, పుస్తకాలు కావలసినవారికి నెలకు రెండుసార్లు యింటికి అందజేయబడునని నెలచందా అణా నిచ్చుకొని వారు గ్రంథాలు, యకార్యదర్శి శ్రీ కే సి గుప్త గారు తెలుపుచున్నారు

(ఆ. ఫస్మాన్)

వైదిక కళాశాల

సింహాద్రిబాగ్ ... వరంగల్

ఎంట్రన్సు పరీక్షలలో కూర్చుండు విద్యార్థులకు తగు అవకాశ మొసగబడు చేరదలచిన విద్యార్థులు త్వరపడి ప్రత్యుత్తరమును బడయుగలరు లేక అణా స్టాంపు పంపి ప్రవేశపత్రమును పొందవచ్చును:

ఇట్లు
నోశేటి లక్ష్మీనరసింహాచార్యులు

...

కాచిగూడెం కాశీశ్వర భక్త సమాజం వార్షిక ఎన్నికలు తారీఖు 4 ఆగష్టు 1944 శుక్రవారము రోజున సాధారణ సభజరిగెను ఆనాడు గణపతి వార్షిక ఎన్నికలు ఈ క్రింది ప్రకారం ఎన్నుకోబడెను-

1 అధ్యక్షుడు-శ్రీ వీరకంఠరాజయ్యగారు
2 ఉపాధ్యక్షుడు పి.విఠల్ రావుగారు
3 మంత్రి బాబునాయని గారు
4 ఉ-మంత్రి యం నరసింహాగారులు యాదవ
5 కోశాధ్యక్షుడు కే రాజయ్యగారు, యాదవ తదితరులు

హైదరాబాదు రేడియో తెలుగు కార్యక్రమము

ఈ మోహరు శనివారం సా॥ 5-15 నుండి 5/30 వరకు ఫిడేలు; నిజయనిర్యాణము డు

కథానిక: శ్రీభాస్కరభట్ల కృష్ణారావు గారు ఫిలింపాటలు

వర్షాలు

కొన్నధాన్యానికి పైకమింకా ఇయ్యలేదు

నెంపటి,

ఈ గ్రామం తా॥ సూర్యాపేటలో చేరివుంది యిచ్చట వర్షాకాలమారంభమునుండి కూడా ఘనమైనవర్షములు కురిసి చెరువులలోకి నీరురాలేదు. బావుల క్రింద నార్లుపోసినారు, నార్లుపెరుగుచున్నవి. మోటలతో పొలముకు తడుపుదామంటె యీ విపరీతమైన గాలికి యెక్కడనీరు అక్కడనే యింకిపోవుచున్నది. పశువులకు మేతలేక మోటలు కూడా గుంజేస్థితిలో లేవు పునర్వసు, పుష్యమి కార్తెలలో మాత్రము సాలేటివర్షాలు కురిసినందువల్ల సజ్జలు వేసినారు కాని వర్షములేని విపరీతమైన గాలివల్ల యివికూడా వాడిపోవుచున్నవి. ఈ గ్రామంలోని రైతులు అతిబీదలు కాబట్టి ప్రతి ఆషాఢ శ్రావణమాసాలల్లో నాగుధాన్యము తెచ్చుకొని జీవించే అలవాటు యీ సంవత్సరము సర్కారు ఇప్పచెపుతారనే భయంవల్ల గింజలున్న మహాశయులంతా యింతవరకే అమ్మకున్నారు. గింజలు కొనటానికి దొరకటంలేదు. నాగుకు దొరకటంలేదు. లేవీ ధాన్యము వసూలుచేసి దాదాపు రెండు మాసములైయుంది యింతవరకు రైతులకు డబ్బు ఇవ్వలేదు పంచులను డబ్బు అడిగితే యింకా లెక్కలు తయారు కాలేదంటున్నారు యిందువల్ల చాలా కుటుంబాలు పస్తులు పడవలసి వస్తుంది హాని యనబడు విపరీతమైన కరువుబాధకు గురి ఆయినారు. యిల్లిల్లు తిరిగి వాళ్ళ కష్టాలన్నీ పెద్దలకు విన్నవించుకుంటే యెవరూ లక్ష్యపెట్టటంలేదు. సేటుపడిపో పెట్టుటకు కూడ యెవరు [illegible] రానటువు లేదు.

డి. రాజిరెడ్డి,
జిల్లాకమిటీ సభ్యుడు,

ఈ దేశమున పరిమళము వ్యాపించ లేదేల?

శ్రీ ఊటుకూరు సత్యనారాయణరావు బహద్దర్ కవిగారు ఉత్తమక్షత్రియకులమునకు చెందినవారు, ఇది నిర్వివాదాంశము. ఏలన, చెళ్ళపిళ్ళ, విశ్వనాథ, పింగళి కాటూరి మొదలగు పండిత ప్రకాండులచేత కీర్తింపబడినవారు, వీరు నైజాము రాష్ట్ర ఆంధ్రులు స్వగ్రామము మధిరతాలూకా గంపలగూడెము.

మద్రాసు పూర్వమంత్రులు, కొండ్రి, బుచ్చయ్య, పుల్లారెడ్డి, పిఠాపురం రాజావారు ఆంధ్రసభ తదితర గౌరవమైన సంస్థలు వీరికవితను మెచ్చి వివిధ రూపములు సన్మానించి సత్కరించినవి,

వీరు పోతన భాగవతము సంపుటించిరి వీరి వీరాభిమన్యు,అహల్య,ద్రౌపది,ఛత్రపతి,అనార్కలీ నాటకరాజములు విరివిగా ఆంధ్రదేశమున ఆడబడుచున్నవి. సీత, వసంతసేన ఆముద్రితములు, వీరి రచనలు యింకనూ కలవు,

వీరినిగురించి చెప్పదలచినచోగితపు కధారూపాలలో వీలు పడదు, అయినను;—

ఈయన జన్మము శ్రీ ఇంట, కర్మమున కావ్యకళోపాసన, అకారణమున శ్రీ ఇతనిని నిరసించి విడనాడినది. మిగిలినది బహుదమునిచ్చు కర్మ మెంటు బిరుదు. కాని ధార్మికదశలో ఉల్లాసము విజృంభణము తగ్గలేదు. వేరు యీతని పొంచభౌతికము గింజలేకయింటు గిలగిలలాడు. కాని కవి భావము రోదసీకుహరమున విహరించుచునుండు మనసువలె మాటయు మెత్తనిది. మంచితనము [illegible] కలిమిగలిగిననాడు గర్వింపలేదు. ఇప్పుడు లేమికిపగడదు, దేహీ అని యాచించడు, ఆశ్రయించడు, పూజ్యుడా! ఆదుకొని అమ్మ మాత్రము పెట్టును అను యిడుముల ప్రకృతి చినవానికి నాబాధలు తెలుపు తెలియదా? అని ప్రత్యుత్తరమిచ్చుచు పోవును. లౌకిక మెరుగదు ఇతడు ధనవంతుడై వుండినవాడు ధనముచే దొంగిలించినచో లోకం ఇప్పుడో మేదసాలినటులు నాటకముల సుంకము చెల్లింపవలెనే ప్రదర్శించి తమ పొట్టకు ధనమార్జించుకొనుచు, పావులు

వీరి రచనలు ఆంధ్రదేశమంతటను ముఖ్యముగా వాఙ్మయవీధుల వ్యాప్తి నల్పమొంద నిజాము రాష్ట్రమున తెలియరాని కారణమున నిరసించిన దినది.

ఇక్కడ నాటి కావ్యకుసుమము పరిమళము వ్యాపించకుండుటకు కారణమేమో?

ప్రతిభయే పువ్వులు కాని చిమ్ముచు బులను చీల్చుకొని రావలెను. ప్రజలు మెచ్చి సన్మానించకుందురే, ఆదృష్టము అనుగ్రహించి నది, అంతియే, ఈ నెల 8వ తేదీ నాడు దాబాదులో గావించిన వీరి అహల్యనాటక ప్రదర్శన సమయమున సన్మానము జరుపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. హర్షదాయకము..

సాధు,

కరీంనగరం గోడాముల నుండి ధాన్యం దొరకక

రైతులకు ఇబ్బందులు

కరీంనగరం, 30-11-43

ఇచ్చటికి చాలా గ్రామాలనుండి రైతులు తిను టకు తిండి దొరకక పోవుటచే నిచ్చి దరఖాస్తులు పెట్టుకొనుచున్నారు కాని కరీంనగరంగోదాములో నుండి రైతులకు ధాన్యందొరకక చాలా ఇబ్బందులు పడుచున్నారు మా॥ దురిసేడు గ్రామపు రైతులు తినుటకు తిండిదొరకక ఏక్కడ గ్రామాదులలో తిండి ధాన్యం దొరకకపోవుటచే వారి గ్రామంలో (30) ఏరుబడి ఇండ్లకు అనగా (400) నాలుగువందల మందికి ధాన్యం కావలయును, అందుచే దురిసేడు రైతులు 3 అమర్దాదు 1353 రోజున కరీంనగరం వచ్చి మా గ్రామములో పూర్తిగా తినుటకు ధాన్యంలేదు కావున మా గ్రామమునకు(50)పెదపల్లా జొన్నలు కావలయునని చెప్పి తహశీల్దారు కరీంనగరంగారి వద్ద దరఖాస్తు పెట్టుకొనిరి. వారు పిండ్లకు (20) పల్లాలు ఇవ్వమని వ్రాసి చప్రాసిద్వారా కమర్షియల్ కార్పోరేషన్ మదదుగారివద్దకి పంపిరి, అక్కడికి రైతులుపోగా వారుఅనగా మదదుగారు డిస్ట్రిక్టుఆఫీసరుగారి సంతకము కావలయునని రేపు రమ్మనిరి, తెల్లవారి మళ్ళీ రేపనిరి, ఇట్లు మూడు రోజుల తరువాత రైతుల ముందే ఒక పెద్దవర్తకునికి (100),వంద బస్తాలు ఉండగా ఇచ్చి ఇదిగో ఇప్పుడే వంద బస్తాలు ఉండగా ఆ పెద్దవర్తకుని చూపుచు వారి కివ్వగానిచ్చి ఇచ్చుట జొన్నలు లేవుపొమ్మనిరి, అప్పుడు రైతులు ఏమయ్యా మాకు జొన్నలు ఇవ్వమని, తహశీల్దారుగారినుండి వ్రాయించి తెస్తిమి మాకు ఇవ్వక ఆయనకిస్తి రేమి? అని అడుగగా మాకు ఎవ్వరూ వ్రాయలేదు బొంది ఇక్కడ జొన్నలు దొరకవనిరి. రైతులు తెల్లవారివచ్చి మొదటి విషయాలన్ని వివరిస్తూ మళ్లీ ఒక దరఖాస్తు తాలూకాదారుగారి వద్ద పెట్టుకొనిరి. తాలూకాదారుగారు ఆ దరఖాస్తు చూచి ఇక్కడ గోదాములలో ధాన్యంలేదన్న కంటనే సుల్తానాబాదుగోదాముల నుండి ధాన్యంతెప్పించి రైతుల కివ్వవలయునని వ్రాసి ధాన్యం మదదుగారి వద్దకిపంపిరి, తర్వాత రైతులు సూటిగా మాకు ఇవ్వమని వ్రాయలేదని చెప్పి మళ్లీ ఒకదరఖాస్తు మాకు జొన్నలు ఇప్పించవలయునని తాలూకాదారుగారి వద్దపెట్టిరి. వెంటనే తాలూకాదారుగారు మదదుగారిని పిలచిరి కాని వారుఆరోజు ఆఫీసుకు రాక ఇంట్లోనే ఉన్నందున సేగేదారును పిలచి మదదుగారిని తనను అనగా తాలూకాదారుగారిని కలిసి ధరనిర్ణయం చేయవలసినదని వ్రాసిచ్చెను ఆప్పుడురైతులు సేగేదారును ఆ మదదుగారును గురుతాలూకాదారు సాయంకాలకలిసి ధరనిర్ణయంచేయవలయునని వ్రాసినారు- కాని మదదుగారు రాలేదు. వారు రేపురండిఅనెను. రైతులు ఆదేవిధంగా తెల్లవారి వచ్చిరి. ఆరోజుగూడ రైతులుపోయి సేగేదారుగారిని ఏమండి యేమాయెనని అడుగగా ఇంకను మదదుగారు పంపకొని లేవలేదు నేను ఇప్పుడే పోయివచ్చినాను. వారు రెండుగంటల తర్వాత వస్తారు, మీరు రేపురండనెను తర్వాతరోజుగూడ రైతులు వచ్చిరి, ఆరోజు తాలూకాదారుగారు లేరనిచెప్పిరి ఇట్లు ప్రతినిత్యం వస్తూపోతూ ఉండిరికాని తాలూకాదారుగారుంటే మదదుగారుండరు మదదుగారుంటే తాలూకాదారుగారుండరు, ఈవిధముగా రైతులు తినుటకు తిండిలేక ప్రతిరోజు ఇబ్బందులుచేయుచుండి 3 అమర్దాదు 1353 నుండి 3 షెహరేవర్ 1353 వరకు తిరిగిరి. కాని ఫలితము లేదనగా ఆఖరుకు రోజులకు మదదుగారుగారును, ఆటునేగేదారుగారును " గాడిదతపాయ బుద్ధిలేదా ఎట్టారోజులు ఎందుకు తిరుగుచున్నారు జొన్నలు ఇవ్వము పోయి మదదుగారిని అడుగుకొనుడని చెప్పిరి ఏమి చేయుడని అంబుపూరి తాలూకా జూరాబాదు గ్రామం రైతులుగూడ దరఖాస్తుపెట్టుకొనుటకు వచ్చిరి- తాలూకాదారుగారు లేనందున మదదుగారి వద్దకు వెళ్లిరికాని వారుఇంట్లో పండుకొని ఈలికి రానందున పొద్దుతో వారిదగ్గర కనంలేక పడియుండిరి ఆఖరుకు సాయంత్రం [illegible] గంటలకు తనబడి బేచ ప్రాసీ [illegible] వద్ద వద్దని నూకిచే యంగా కూడ [illegible] రైతులు దరఖాస్తునిస్తే నావద్దకు రాకండి తాలూకాదారుగారి వద్దకే పొండని చల్లగా ఇచ్చెప్పసిరి- ఇట్లు ఈవిధంగా రైతులు గ్రామాదులలో ధాన్యందొరకక రోజు కరీంనగరంవచ్చుచున్నారుకాని డిల్లగకాటి ధాన్యం దొరకుటలేదు దీని [illegible] రైతులకు [illegible] ఎక్కువ పడుచేసి స్వీయాసకు భంగము వాటిల్లును కావున ప్రభుత్వమువారు పైవిషయములను గమనించి వెంటనే రైతులకు ధాన్యందొరకే ఏర్పాటుచేయగలరని ప్రార్థించుచున్నాను

ఇట్లు
పి. ప్రభాకర రావు,
ఆం, మ, స, జిల్లా, సం. కార్యదర్శి

౧౫వ ఆంధ్ర దేశ గ్రంథాలయ మహాసభ.

సికింద్రాబాదు 3-౮-౪౮

౧౫వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభా హ్వాన సంఘమునకు నిధులకు విచ్చిన వారలు (ఆగష్టు ... రూపాయలు)

కొత్తగూడెము వారు

... శెట్టి లక్ష్మీనరసింహం ... లాలాబూర్ ... లాల్ జీ ... ౧౦ ... తెరాం సోమశేఖరం ౧౦ మల్ ... లాల్ ... గోవర్ధన లాల్ మల్ ... జగన్నాథ్ ... నీతారాం ... సింగ్ బాబు ... రత్నం ... గోపాలం ... గోపాలరావు ... నరసయ్య ... లాల్ రామ ... గోవర్ధన ... రఘుపతిరావు (జానకీపురం)

ఖమ్మంవారు

... రావు ... నారాయణ రావు ... సుబ్బారావు ... చిన్న కృష్ణ ... వెంకట రామయ్య ...

వరంగల్లువారు

... లాల్ ... నారాయణ ... రావు ... వకీలు ... నారాయణ

ఆకుల లక్ష్మీనారాయణ

౧౫వ ఆంధ్ర దేశ గ్రంథాలయ మహాసభ

ఆహ్వానసంఘ ప్రకటన

సికింద్రాబాదు. 3-౮-౧౯౪౮

ఆహ్వానసంఘం ౨౫ జూలై సమావేశమున నిర్ణయించిన కార్యక్రమం ఆంధ్రదేశ గ్రంథాలయసంఘపు అంగీకారానికి పంపబడింది. కార్యక్రమం విషయమై ౩౧వ జూలై బెజవాడలో జరిగిన ఆం. దే. గ్రంథాలయ పాలకసంఘ సమావేశమున కార్యక్రమం యీ దిగువ సూచించిన విధంగా సవరించి అంగీకరించబడింది. మహాసభాధ్యక్షులుగా శ్రీ బూర్గుల రామకృష్ణారావు బి. ఏ. యల్ యల్. బి. గారు, సభా ప్రారంభకులుగా శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారున్నూ ఎన్నుకోబడ్డారు. సభ ౧౪, ౧౫, ౧౬ ఆగష్టు (ఆగష్టు ... మెహర్ ...) జరుప నిశ్చయించబడింది. కార్యక్రమం వెంకటి రోజు ఉదయమే ప్రారంభమవుతుంది. మహాసభతో పాటు గ్రంథాలయ ప్రదర్శనం, వివిధ కళా ప్రదర్శనాలు జరుగుతవి. ప్రజానీకాన్ని విరివిగా పాల్గొనాలని కోరుతున్నాము. ఇట్లు

కోదాటి నారాయణరావు,
ఆహ్వానసంఘ కార్యదర్శి,

కార్యక్రమం

౧౪-౮-౪౮ శనివారము

౧౫వ ఆం. దే. గ్రం. మహాసభ ఉదయము ... గంటలకు గ్రంథాలయ ప్రదర్శనము, ప్రారంభకులు — శ్రీమతి ... గారు ... (గుంటూరు ...) సాయంత్రం ... గంటలకు ... సభాపతి ... ప్రారంభం — శ్రీ ... రావు బి. ఏ. (ఆం. దే. గ్రం. సంఘాధ్యక్షులు) ... కార్యదర్శి ... సంఘాధ్యక్షులు) రాత్రి — వినోద ... సభ.

౧౫-౮-౪౮ ఆదివారము

ఉదయము ... గంటలకు ప్రజాశాఖా సమావేశము అధ్యక్షులు — శ్రీ ... వెంకటేశ్వర్లు గారు ... (... సారస్వత పరిషత్తు ...) సాయంత్రం ... గంటలకు సభా ... అధ్యక్షులు శ్రీ ... గారు ... బి. ఏ. యల్. టి. (ఆంధ్రభాషా పరిషత్ ...) (అధ్యక్ష ...)

౧౬-౮-౪౮ సోమవారము

ఉదయము ... గంటలకు మహాసభ తీర్మానములు ... ౫ గంటలకు శ్రీ నీతారామాంజనేయ ... వర్తక గ్రంథాలయములో ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘసర్వసభ్యసభ, జిల్లా, తాలూకా, నగర గ్రంథాలయసంఘములతోటి ఆ దే. గ్రం. సంఘ సంబంధమును గూర్చి చర్చ.

చందాదారులకు గమనిక

మీకు మా కార్యాలయము నుండి జవాబు, అవసరమున్న జవాబి కార్డులు వ్రాయండి. మీ పత్రికా యెతుడూరముకావలెన్న మీ చందా నెంబరుతో సహా వ్రాయండి. ఇట్లు

గోలకొండ కార్యాలయము.

గుమాస్తా సంఘము

—కరనాడు హైదరాబాదు గుమాస్తా సంఘములో సెం. ౫ నుంచి సెం. ౭ వరకు కార్య నిర్వాహకసమావేశము జరిపి యీ క్రిందితీర్మానములు చేయబడినవి.

౧ సంఘ సభ్యత్వరుసుము హెచ్చించుటను గురించి చర్చించి రూ ౦౦ లకు తక్కువ వేతనము గల సభ్యులు ప్రవేశరుసుము రూ ౧ వార్షిక చందా రూ ౧౨ చెల్లించుటకును రూ ౦౦ నుండి హెచ్చు వేతనముగల సభ్యుల ప్రవేశరుసుము రూ ౧ యున్నూ వార్షిక చందా రూ ౩ లు న్నూ చెల్లించుటకు తీర్మానించనయినది.

౨ ఇప్పటివరకు మార్కెట్టుకు శుక్రవారము శెలవు ఉండుటచేతనూ కష్టమున్నూ, గూడ్సు వగైరా, నిర్వహించవలసివచ్చిన ఆదివారం శెలవు అగుటచేతను వగైరాలకు సంబంధించిన మార్కెట్టువారికీ సంస్థ శుక్రవారము శెలవు ఉపయోగించుకొనుటలో అభ్యంతరము కలుగుచున్నది. కనుక దీనిని విచారించి గుమాస్తాలందరు వారమునకు ఒక రోజు శెలవును సక్రమముగా ఉపయోగించుకొనుటకొరకు శుక్రవారమునకు బదులుగా ఆదివారమునాడు శెలవుదినముగా రోజ్నాలు చేయించవలెనని మార్కెట్టుకమిటీవారిని యీ సంఘమువారు ప్రార్థించుచున్నారు.

౩ జులై ౨౦ మీజాన్ పత్రికలో ప్రచురింపబడిన గుమాస్తాలసంఘమహాజనసభ అనుకీర్తి గలో ప్రకటింపబడినవార్త ప్రథమమున సంఘము వర్తకుల పాలుపడుచున్నది బయటపడినది, అని వ్రాసియున్నారు, ఇది అసత్యమయిన వార్తయే గాక వర్గద్వేషమును కలుగజేయునదిగా వున్నది. కనుక యిట్టి వ్రాతలను వ్రాయకుండుటకై మీజాన్ పత్రికా విలేఖరులను హెచ్చరించుచూ వున్నాము. మరియు విలేఖరుల పొరపాటువల్ల యీ ఆరోపణకు వర్తకమహాశయులు అన్యథా భావించకుండుటకై ప్రార్థించుచూ వున్నాము.

ఇట్లు
అంకిత వెంకటనరసింహం,
కార్యదర్శి.

శ్రీ ఆంధ్రవాణి గ్రంథాలయము.

మల్కాజ్ ౨౦-౧౦-౧౩౫౩ఫ.

వార్షికోత్సవ అధ్యక్షతకై ప్రముఖ నాయకుల కొరకు తగిన యేర్పాటు గావించుటకై సభ సమావేశమాయెను శ్రీరాజా బహద్దుర వెంకటరామా రెడ్డిగారు సూచింపబడిరి వారిని అధ్యక్షత స్వీకరించుటకు శ్రీయుత ప్రధాన అధ్యక్షులగారు స్వయము గా వారిని ప్రార్థించుటకు నిర్ణయమైనది.

సానుభూతి

మాపూర్వ పండితాగ్రగణ్యులు గ్రంథాలయా భిమానులును అగు సాలె బసవలింగయ్యశాస్త్రి గారు నిన్నటిదినము పరమపదించిరి వారి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదింప ప్రార్థించుచున్నాము.

ధాన్యముల కొరతచేత పల్లెలవారు అతి బాధకొర్వలేక యిచ్చటికి వచ్చుచున్నారు పెసలు, మొన్నగు ధాన్యములను తీసుకొనుచున్నారు.

జొన్నలు మొన్నగు ధాన్యములు వారికి లభించక ప్రైవేటు స్వయముల గుగ్గిళ్ళరొట్టెలుగా చేసుకొని అతి బాధ సహించి జీవించుచున్నారు ప్రభుత్వమువారు వారికి ధాన్యాదుల సప్లై మును గావించగలరని ప్రార్థన.

పాములపర్తి (జాగీరు)

(ఓ.వి.)

ఇదిసిద్దిపేట తాలూకాలో చేరిన గ్రామము అర్ద్రకార్తిలో కొద్దిగా వానలు పడినందున రైతులు వచ్చజొన్నలు అలికించారు మినుకలు మొలకలను చెరచినవి. తిరిగి పెద్దపుచాలలో అలికిరి. కాని ఈసారి గూడా ఆడే గతిపట్టెను దేవుని మీద భారము వేసి మరియొకసారి అలికెదమనిన విత్తనములు దొరుకుటలేదు. అయినా కష్టపడి సంపాదించి కొందరు అలుకుతున్నారు. ఒకటొ మిదిరిలు ఇంకా వుండిఉన్న వి. రెండవది ఈ కార్తిలో అలికితే జొన్నలు పండేది కష్టము జొన్నకు బదులు సువ్వలు, ఒత్తి పైరైనా అలికెద మన్న తిండికి పనికిరాని దినుసులు అలికిన ప్రభుత్వ మూడింతలు తన్నుతావాక్ వేయబడునని క్రొత్త గస్తీలు వెళ్ళినవి ఇట్టిపనినిగూర్చి పని చేయవలెనో రైతులకు బోధపడుట లేదు.

కార్యాలయము మార్పు

ఇదివరలో ఆంధ్రమహాసభ స్థాయి సంఘ కార్యాలయాన్ని తాత్కాలికంగా మార్చియుంటిమి, ఇప్పుడు అనుకూలమయిన, అవసరాలకు సరిపోవునట్టి యీ క్రింద వివరించిన భవనంలోకి కార్యాలయం మార్చబడ్డది. మరింక ఉత్తర ప్రత్యుత్తరములు క్రింది అడ్రస్ కు పంపుచుండగలరని ప్రార్థన. (అడ్రస్: — ౧-౨-౫ లింగంపల్లి చెరాహ్, హైదరాబాదు. ద.)

కస్తూరీబాయి జాతీయనిధి.

కమ్మంమెట్టు స్థానిక ... కీ॥శే॥ కస్తూరీబాయి జాతీయనిధికై రూ. ... వసూలు చేయబడి, హైదరాబాదు నిధి వసూలు సంఘమువారికి ... పంపబడినది.

ఇటీవల మరల శ్రీమతి సరోజినీ నాయుడుగారినుండి మరికొన్నినిధి వసూలుకై టికెట్లు వచ్చినవని ... అన్నారు,

రఘునాథ్ మల్
బ్యాంకర్

అబిద్ రోడు హైదరాబాదు— దక్కన్.

అన్నిరకములు బ్యాంకు వ్యవహారములు శాస్త్రీయమగు పద్ధతులలో జరుపబడును.

బ్రాంచీలు —

శేరుమస్త్రీగంజు సికింద్రాబాదు.

...

ఈ లక్షణములు నీకున్నవా?

౧. ఋతుకాలముగా నుండక దట్టముగు రోమములు కలిగి యుండు శరీరము
౨. శిరస్సు మందముగా ప్రక్కలకు జాలియుండక దిన్నగా నుండ వలయును.
౩. నుదురు ముడతలు లేనిదిగా నుండ వలయును.
౪. కొనలు ఎత్తుగాను, లావుగాను, ఉండ కూడదు.
౫. కండ్లు స్వచ్ఛముగాను, నిర్మలముగాను, ఎర్రని జీరలు అనగా రక్తనాళములు కనబడనివిగను ఉండ వలయును.
౬. కని గ్రుడ్లు మెండుగా పొడిగాని రాక, దృష్టిసౌంద్యము కల, చురుకు గలచూపు, చక్కని ప్రకాశము కలిగి యుండ వలయును.
౭. కనుబొమ్మలు, కనురెప్పలు, ఉబ్బి యుండ కూడదు.
౮. కణతలు, కండ్లు గుంటలు పడ కూడదు.
౯. కనురెప్పలు ముక్కు కొన పెదవులు నల్లబారరాదు.
౧౦ నోరు నడచునప్పుడును, నవ్వినప్పుడును, మాట్లాడునప్పుడును యుండవలయును. పెదవులు లావెక్కి గూడదు—
౧౧— నాలుక పొడిగాని జిగురు గానిలేక గులాబి రంగు కలిగి యుండ వలయును—
౧౨. కంఠము మిక్కిలి పొడవుగాక, మిక్కిలి పొట్టిది గాక తాళ్ళపక్కలంత లావుండునో అంత లావు ఉండ వలయును— మరియు ప్రక్కలకు ఒరిగియుండక దేహమునకు మధ్యగా నుండ వలయును—
౧౩ — రొమ్ము విశాలంపు రేలి నుండ వలయును—
౧౪— ఉదరము కంటె వక్షస్థలము ఉన్నత స్థితియందుండ వలయును—
౧౫— స్త్రీలకు స్తనములు మిక్కిలి పెద్దవిగా గాని లేక అసలు ఎండిపోయిగాని ఉండక దేహస్వాస్థ్యమునకు తగినట్లు సహజ పరిమాణము కలిగి యుండ వలయును—
౧౬ కడుపు ముందునకు పెరిగిరాకూడదు. వెనుకకు ఆకర్షించినపెన్ను వూసకు తాకునట్లుండవలయును
౧౭ చర్మము ఏమీ గానగాను, తడిగాను ఉండక కొంచెము చెమ్మగలిగి చక్కని స్థితి స్థాపక గుణము (సాగుడు గుణము) కలిగి మృదువుగా నుండ వలయును—
౧౮— దేహమందు ఏవిధమగు మచ్చలు లేక చర్మమంతయు ఒకేరంగు కలిగి యుండ వలయును—
౧౯— వెన్నుపూసపంపులు తిరుగక తిన్నగా నుండ వలయును— మరియు ఇరుప్రక్కల లావుమైన కొలకు లోనై యుండ వలయును—
౨౦— ఆకలి తగు విధముగా తిని స్వాభావికాహారముతోనే తృప్తిపొంద వలయును. మరియు భుజించిన పదార్థములు లోపల జీర్ణమగు చున్నట్లు తెలియబడకనే జీర్ణమగుచుండ వలయును.
౨౧ మూత్రము ఒక లేతపసుపు రంగు కలిగి యుండ వలయును. మలము నప్పుడు ఏవిధమగు బాధగాని తనకు తెలియ తగినంత వేడిగాని యుండ కూడదు—
౨౨— మలము గల్లబాటులేక మిక్కిలి గట్టిగానుండక సర్గంధము లేనిదిగా నుండ వలయును, మరియు అపానమునకు మలినము అంటుకొనక కూర్చున్న చోటనే బయటికి వెలువడవలయును శౌచము చేసికొను నవసరముండకూడదు.
౨౩ గోళ్లుపిప్పిగాకాని లేక పాంతముగా నూడిపోయి కాని యుండక గులాబి రంగుకలిగి యుండ వలయును.
౨౪ పెంట్రుకలు మెరుపు ప్రదేశమంతయు దట్టముగు రోమములు కలిగి యుండ వలయును.
౨౫ నిద్రమిగుల ప్రశాంతముగాను కలలు మొదలగు నానిదే కలత లేకుండ యుండ వలయును మరియు ఉదయమున లేచినవెంటనే బడలికగాను బుద్ధిమాంద్యముగాను ఉండక చైతన్యసహితముగాను, ఉత్సాహముగానుండ వలయును,

ఈ పైన పేర్కొనబడిన లక్షణములు యందేవి యైన నుండక నాకిది విరుద్ధము అగునని గోచరించిన అనారోగ్యము కలదని తెలిసికొని వెంటనే ఆరోగ్యభాగ్యమునకై తగుకృషిచేసి మీజీవితమును సార్థకము గావించుకొనుడు.

వివరములకుగాను ౬ అణాల పోస్టు బిళ్ళలు పంపిన నివేదిక పంపబడును.

శ్రీయోగాశ్రమము మునులతోట

పల్లె తాలూకా గుంటూరుజిల్లా

ఖమ్మంమెట్టు వార్తలు

కలపవర్తకుల సంఘము

(స్వ-వి) ఆగస్టు ౪

ఆగస్టు ౧వ తేది కలపవర్తకులు సుగ్గల లింగం గుప్తాగారి అధ్యక్షతన గుమ్మగుంట్లకృష్ణమూర్తిగారి నూతన కలప ప్లాటునందు సమావేశమైరి. కలపవర్తకులు సభ్యత్వ రుసుము వారిక్రమముగా రూ. 3.00 చెల్లించుచుండుటయేగాక వెంకటగిరి రోడ్డు ప్రక్క నూతనము గాబ్రకటనచేసిన ప్లాటులోనికి కలపమండీని సాధ్యమైనంత త్వరగా తెమ్పుటను — స్థానికముగానున్న (గంధాలయమునకు [illegible] ఇవ్వవలెనని గాను సాధ్యమైనంత త్వరలో యీసంఘమువారు ఒక ఆలయ నిర్మాణమునకు పూనుకొనుచున్నారు. తీర్మానించిరి. అనంతరము ఎన్నికలు జరిగెను; శ్రీ సుగ్గల అక్కలింగం గుప్తాగారు అధ్యక్షులుగను వీరపల్లి సూరయ్యగారు కార్యదర్శిగను, తొటకూర రంగయ్యగారు కోశాధిపతిగను, మరినలుగురు నిర్వాహక సభ్యులుగను ఎన్నుకొనబడిరి.

హరిజనులకు బియ్యము.

స్థానికముగా కంట్రోలు ధరకు బియ్యం అమ్ముటకై ఖమ్మంతాలూకాదారు వారి ఆజ్ఞ ప్రకారము కొన్ని దుకాణములు ఏర్పాటు చేయబడినవి. జహీర్‌పురము దుకాణములో ఎరగిగుంట్ల హరిజనులకు బియ్యముకాని జొన్నలుకాని వరుసగా దొరకనందునను అస్పృశ్యతవల్ల హరిజనులు చాలా యిబ్బంది పడవలసి వచ్చుచుండుటచేతను హరిజన సేవక సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి యల్లాప్రగడ కృష్ణమూర్తిగారు మహ్మదు సాహెబ్; తహశీల్దారుగారితో చెప్పి పెట్టుకొని ప్రత్యేకముగా వాడలో వారికి కావలసిన బియ్యము జొన్నలు అమ్మించుటకు ఏర్పాట్లు చేసినారు. వారలకు ధన్యవాదములు.

ఆంధ్రజాతీయ పక్షము
ఖమ్మంతాలూకా కమిటీ
గ్రామసేవాసంఘములు

వెంకట్రామాపురము ౨౩-జూలై

ఈగ్రామ ప్రజలు సమావేశమై గ్రామసేవాసంఘమును ఏర్పాటు చేసుకొనిరి.
అధ్యక్షులు — రావూరు మల్లయ్యగారు, కార్యదర్శి, శ్రీరామదాసు రామయ్యగారు.

సభ్యులు

౧. కందుల నర్సయ్యగారు: ౨, కందుల వెంకటనర్సయ్యగారు, ౩, రాయల లింగయ్యగారు, ౪. కందుల విశ్వనాథంగారు.

గువ్వల గూడెము

శ్రీయుత మొత్తవరపు నారాయణగారి అధ్యక్షతన గ్రామస్థులు సమావేశమై గ్రామసేవాసంఘమును ఏర్పరుచుకొనిరి.
అధ్యక్షుడు — వనం రాజేశ్వరసింహారావుగారు. కార్యదర్శి — చావా కోటయ్యగారు

సభ్యులు

౧. మొత్తవరపు నారాయణగారు, ౨. వేముల వెంకయ్యగారు ౩. నెల్లూరు సూరయ్యగారు.

చిరుమర్రి

గ్రామ ప్రజలు శ్రీయుత చావా వెంకట కోటయ్యగారి అధ్యక్షతన సమావేశమై గ్రామసంఘమును ఏర్పరుచుకొనిరి.
౧. అధ్యక్షుడు, బండి వెంకయ్యగారు, కార్యదర్శి నెల్లూరు భద్రయ్యగారు,

సభ్యులు

౧. సామినేని మంగయ్యగారు ౨. మాకా పిచ్చయ్యగారు ౩. బత్తుల నారాయణగారు ౪. సామినేని సుబ్బయ్యగారు ౫. సామినేని కంఠయ్యగారు.

ముజ్జుగూడెం

శ్రీ చిరాకిపురి శేషయ్యగారి అధ్యక్షతన గ్రామస్థులు సమావేశమై గ్రామసేవాసంఘమును యేర్పరుచుకొనిరి.
అధ్యక్షుడు — చిదిమళ్ళ లక్ష్మయ్యగారు — కార్యదర్శి; కంచిపాటి వెంకటేశ్వరరావుగారు

సభ్యులు

౧. సున్నా రంగయ్యగారు ౨. తన్నీరు నారాయణగారు ౩. విశ్వనాథంగారు ౪. రంగావఝ్ఝల రామకృష్ణయ్యగారు ౫. చిరాకిపురి సీతారామయ్యగారు

ఇట్లు
చావా వెంకటకోటయ్య

జాజిరెడ్డిగూడెం

ఈ గ్రామమె సూర్యాపేట తాలూకాలోనిది జనసంఖ్య (౩౭౭౪) అందులో దాదాపు (౧౧౦౦) మంది ధాన్యం కొనుక్కుతినేవారే యున్నారు. కొనుక్కుతినేవాండ్లు రేషను సిస్టము క్రిందనే సేల్ సోసయిటీ యేర్పాటు చేయవలెనని తహశీల్దార్ మీద ఒత్తిడి పెట్టుచున్నారు. కాని ప్రత్యుత్తరము రానందున [illegible] విచారించినారు. వాటి మీద [illegible] జాజిరెడ్డి [illegible] గారికి పంపుచూ తొందరగా డబ్బు వసూల్ చేసి [illegible]

[illegible] జిల్లా [illegible]

౧. కాలువలు [illegible] వర్షములు బాగాపడి కుంటలు ప్రాజెక్టుకుంట్ల [illegible] చెరువులన్ని నీటితో నిండుగా వచ్చినప్పటికిని పడినవి, పుష్కలముగా వచ్చిన [illegible] మొదలగునవి అసలు వేసినవే కొద్దిలేకపోగా ఆధిక వర్షముల వల్ల యెర్రపడి ఫలించు నమ్మకము లేదు

౨. యీ ప్రాజెక్టు కాలువలలో [illegible] గించబడిన తారీఖులకు ఒకటి రెండు రోజుల ఇంచుమించుగా సాగునిమిత్తం నీరువదిలినారు

౧ ప్రోంబిడ్కానల్ [illegible] నుండి
౨ గడ్డికానల్ [illegible]
౩ లెఫ్టు [illegible] కానల్ [illegible]

౩ యీ కాలువల క్రింద నీరు వదలిన [illegible] యున్న రైతులు సాగు మొదలిడి చేయుచున్నారు. అందాజా వారం రోజులనుండి [illegible] సాగినది [illegible] గా సాగుటలేదు. కారణమేమనగా యిచ్చట కూలి జనము తక్కువ, వ్యవసాయము [illegible] నల్గొండ జిల్లాలో నాట్లు కోతల సమయములలో యితర గ్రామముల నుండి అంగ్లేజీపరిహద్దు శీతానగరం చింతపల్లి గ్రామముల నుండి కూలిజనము వచ్చెడి వారు. అయితే యీ సంవత్సరము నల్గొండ జిల్లాలో [illegible] వారి ప్రాంతముల నుండి కూలిజనము రానటం లేదు. అందువలన నాట్లుబాగా సాగుట లేదు కావున మరియు [illegible] వారు. యీ నాట్లు వర్కోతల నిమిత్తం [illegible] యిబ్బంది [illegible] కూడా కరోడ్గిరి వారికి [illegible] యీ ప్రాజెక్టు [illegible] లో [illegible] యీ ప్రాజెక్టు రైతు [illegible] విజ్ఞప్తి చేయుచున్నాము. అట్లు దయయుంచ [illegible] యీసం ప్రాజెక్టు [illegible] వసూలు [illegible] తప్పనిసరిగా [illegible] ప్రభుత్వమువారికి తెలియనిదికాదు, అనుభవజ్ఞులు "[illegible]" అనువానిని వారియొక్క సభాపము మీద చెప్పిన విషయమేయని అందరికి తెలియును

౪ యికగంగవరం రైతులయొక్క బాధలేమి యిబ్బందులు యిదివరకు యెన్నిమార్లో పై అధికారులకు మనవి చేసు [illegible] కాని యింతవరకు దాని విషయమై మాలు అధికారులు గాని, లోకల్ ఫండు అధికారులు గాని [illegible] అధికారులుగాని యేమి శ్రద్ధవహించినట్లు కనబడుటలేదు [illegible] అధికారులు యీ రోజులలో మా గ్రామము వచ్చి మా బాధలు [illegible] ప్రాజెక్టు [illegible] వరకు దారివిషయమై పరిశీలించి చూచిన మాయొక్క యిబ్బందులు అగపడగలవు. అధికారులకు పత్రికద్వారా మా విజ్ఞాపన యేమన గా మా గ్రామమునకు పర్యటనకువచ్చి యీ రైతుల యొక్క యిబ్బందులను చూచి అతిశీఘ్రములోననగా వరికోతల వరకైనా యిట్టియిబ్బందుల నుంచి [illegible] విముక్తి చేయుదురు అని నమ్ముచున్నాము.

౫ యీ సం యీ ప్రాజెక్టులో నీరు (౧౭) అడుగులు అందాజాగా యున్నవి. అందాజా (౨౦౦) ఎకరములు నాట్లుపడగలవు అది [illegible] యీ సం [illegible] యెదురుచూచుచు.

ఒక రైతు

శ్రీశబ్దానుశాసనాంధ్ర భాషా మందిరము
ఓరుగల్లు

౫-౮-౪౭వ తేది సాయంకాలము భాషామందిరమున భాండాగారము యొక్క ఎన్నికలు శ్రీ మాదూరి రంగయ్యగారి అధ్యక్షత క్రింద జరుపబడెను. ఈ క్రిందిసభ్యులు ఏక గ్రీవముగా మహాజనసభచే యెన్నుకొనబడినారు,

అధ్యక్షులు — కొమరవెల్లి [illegible] గారు
ఉపాధ్యక్షులు — మాదూరి రంగయ్య, కొండూరి రామలింగం, [illegible] గారు
కార్యదర్శి — [illegible] రావుగారు — సంయుక్తకార్యదర్శి — [illegible] గారు
సహాయకార్యదర్శులు — [illegible] రావు, [illegible] గారు
కోశాధికారి — [illegible] గారు

కార్యనిర్వాహక వర్గసభ్యులు.

[illegible] రావు, [illegible] రావు, [illegible] రాజశాస్త్రి, డాక్టర్ [illegible] గారు.

సేల్ సోసయిటీపై [illegible] డబ్బు వసూల్ [illegible]

ఈ మధ్య యిరమలవద్ద సేల్సు సోసైటీపై రామకృష్ణారెడ్డిగారు [illegible] చేసి [illegible] కొన్నారు. ఈ విషయము [illegible] ఇంకా చాలా [illegible] కలవు. [illegible]

ఇట్లు
ప్రతాపరెడ్డి.
తాలూకా కాంగ్రెసు సభ్యుడు,

అమెరికా పత్రికలు చదువుతాడా!

పంచగని జూలై ౩౦—

అమెరికా విమర్శనకు సమాధానం గాంధీమహాత్ముడు న్యూస్‌క్రానికల్ (లండన్) పత్రికా విలేఖరికి తెలిపెను.

మిస్టర్ జిన్నాకి అన్ని సంగతులూ తెలుసునుకాని నేను తెలిపినను అ చర్చ ప్రారంభానికికూడా పనికిరాదని చెప్పి దానిని తోసివేయడం అమెరికా చాలా నులభంగానిపిస్తుంది.

"ఈ ప్రతిపాదన చర్చ ప్రారంభానికికూడా పనికిరాదంటే [illegible] దానిగురించి [illegible] ఇంకేవస్తు [illegible]?

ప్రకటన

ప్లాట్సు సేల్ మార్కెటు (కొత్తగంజ) శంకరపల్లి తా॥ జనూబ్ జిల్లా అత్రాపుబల్దా సర్కైఖాసు ముబారకు హజ్రాజు గురించి [illegible] మెహరు సన్ ౧౩౫౬ ఫసలీ ఏర్పాటు చేసి వుంటిమి. కాని కొన్ని సర్కారీ అవశ్యమైన పనులు వుండటంవల్ల యీ తారీఖు మార్చి రెండవ తారీఖు [illegible] ఆబాన్ సన్ ౧౩౫౭ మొకరరు చేసినాము, కనుక యీ తారీఖు రోజు సాయంత్రం ౫౦. లకు శంకరపల్లిలో అలీజనాబు అవ్వల్ తాలూకాదారు సా॥ [illegible] జిల్లా సమక్షంలో హరాజు కాగలవు, కావున ఖ్వాయిషుమందులున్న మరియు దుకానదారులకు తెలుపనైనది.

[illegible]

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions — BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 19 — No. 28 | Published on every Monday and Thursday. Hyderabad Dn. | 10—8—1944

హిందూ ముస్లింలు కలిసి ప్రార్థనలు సలుపవలెను

అజ్ఞాతవాసులు తెరబైటికి రావలెను

అగస్టు ౯వ తేదీ సందర్భంలో మహాత్మునిచే ఈక్రింది ప్రకటన చేయబడింది /

"౯వ అగస్టునాడు వివిధములుగా [illegible] కాంగ్రెసు వాదులు [illegible] భారత స్వాతంత్ర్య [illegible] ఒక నూతనాధ్యాయము ప్రారంభించింది. [illegible]

[illegible]

వాదులు అయినా, కాకపోయినా, అగస్టు తొమ్మిదవ తేదీన ఇటీవల నా ప్రకటనలో నేను పునరుద్ఘాటించిన ౧౮ విధాల కార్యక్రమాన్ని అంతనో, కొంతనో ఆచరించాలి

ఉదాహరణకు ప్రతివారు ఆనాడు నూలు [illegible] పరస్పర [illegible] అన్ని వర్గాలవారూ ప్రయత్నించాలి

భారతదేశ క్షేమం కోసం పరస్పరమూ అంగీకారానికి వచ్చేందుకు గాను భగవంతుడు నాకూ, జనాబ్ జిన్నాకు తగు బుద్ధిప్రభావాన్ని ప్రసాదించవలెనని కోరుతూ హిందువులు ముస్లిములు సమిష్టి ప్రార్థన కార్యక్రమాలను జరపాలి

హిందువులంతా హరిజనుల [illegible] వారికి అవసరమైన సేవ చేయాలి

దేశమంతటా పరసేవ, పరసహాయ ఉత్సాహం వ్యాపించవలె

అధికారులైనా, అనధికారులైనా, ఇంగ్లీషువారిని ఏ విధంగానూ [illegible] నేను ఎక్కడ కలుసుకున్నా [illegible] అనుభవించాను ముఖ్యంగా ఆగస్టు ౯వ తేదీన వారి సహకారాన్ని ఆపేక్షిస్తున్నాను

విశ్వవిఖ్యాతంలో అగస్టు తీర్మానం చేయబడలేదని వారు తెలుసుకోవాలి భారతదేశ ప్రజల సహాయమే మాత్రమే అందులో ప్రతిఫలించినది

నా అహింసా విధానంలో నమ్మకమున్నవారు ఆనాడు ఉపవాసం చేసి ప్రార్థనలు జరపాలని కూడా ఇష్టపడుతున్నాను ఏదో చేయాలనుకుని చేయమన్నట్టుగా చేయరాదు

ఆత్మశుద్ధికోసం తపస్సులాగా నిష్కల్మష చిత్తంతో దీనిని చేయాలి నేను పూహించుకున్న విధంగా ఈ కార్యక్రమం కొనసాగితే, ప్రజల కష్టాలు త్వరలో తీరిపోతవి ఈ విషయమై నాకు సందేహం లేదు"

మహాత్ముడు సూచించిన ౧౮ విషయాలు

సేవాగ్రాం అగస్టు

అగస్టు ౯వ తేదీ కార్యక్రమాన్ని గురించి గాంధీజీ సూచించిన ౧౮ విషయాలు ఈ కలకార్యక్రమము ఇది — ౧ హిందూముస్లిం ఐక్యత ౨ అస్పృశ్యతానివారణ ౩ మద్యనిషేధం ౪ ఖాదీ ౫ ఇతర కుటీర పరిశ్రమలు ౬ గ్రామ పారిశుధ్యం ౭ ప్రాథమిక విద్య ౮ వయోజన విద్య ౯ మహిళాభ్యుదయం ౧౦ నిమ్న జాత్యుద్ధరణ ౧౧ ఆరోగ్య విద్య ౧౨ మాతృభాషాప్రేమ ౧౩ ఆర్థిక సాపురస్య కృషి

బెంగాలు క్షామం

బెంగాలులో క్షామబాధ తగ్గలేదని నగరిని స్వయంగా వెళ్ళి పరిస్థితులను కనుగొంటానని మహాత్ముడు తన అభీష్టం ప్రకటించెను, కాని మహాత్ముని బెంగాలు పర్యటన వారి ఆరోగ్యపరిస్థితిపై ఆధారపడి యుండగలదు,

గాంధీ జిన్నా సమావేశం

జిన్నాగారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ మహాత్ముని దగ్గరినుండి తిరిగి ఉత్తరం రాలేదని, బొంబాయి వెళ్ళిన తరువాత నిర్ణయించి పత్రికలలో ప్రకటించగలనని చెప్పెను

[illegible]

ఆంధ్ర కాంగ్రెసువాదుల సభ నిషేధింపబడింది

గుంటూరు అగస్టు ౩

గుంటూరుజిల్లా మేజిస్ట్రేటు దేశరక్షణ చట్టం ౫౬ (౧) క్రింద దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారికి, వి. వి. బ్రహ్మయ్యగారికి, మరి ఇక్కడ జరుగవలసిన ఆంధ్ర కాంగ్రెసువాదుల సభను జరపరాదని తెలియజేస్తూ, ఆజ్ఞ ఇచ్చినాడు అందువల్ల సమావేశం జరగలేదు,

మహాత్ముని నాయకత్వంలో తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ, ఇటీవల రాజ్యాంగ విషయాలపై ఆయన చేసిన ప్రకటనను ఆమోదిస్తూ తీర్మానించి గాంధీజీకి తెలియజేసినారని తెలుస్తున్నది,

భారత స్వాతంత్ర్యసమస్య అమెరికా జోక్యం

భారతస్వాతంత్ర్య విషయంలో అమెరికా జోక్యం కలిగించుకునే సూచనలు అంతరించినట్టున్నవి, అప్పుడు అమెరికావారు [illegible] అపరసురలు- [illegible] పరాధీన జాతులన్నింటికీ స్వాతంత్ర్యమ్ము [illegible] ఏవ్యాఖ్యానం [illegible] — అదీగాక, భారతవిషయంలో అమెరికావారు ఇకపరకే తప్పులోవ తొక్కియుండిరి అని ప్రెస్టన్ గ్రోవర్ (అమెరికాలోని ఆ ప్రెస్ విలేఖ) ఒక వ్యాసములో వ్రాసెను)

హిందూ దేశీయులకు రష్యన్ పతకములు

ఈ యుద్ధంలో, రష్యాకు ఆహారము ఇతర సామగ్రిని అందించటంలో అనుకూల ధైర్య సాహసములను చూపినట్టి కొందరు సైనికులకు తెహరాన్ లోని రష్యన్ రాయబారి ఒక గొప్ప ఉత్సవము [illegible] బహూకరించెను, ఇట్లు బహుమానము పొందినవారిలో, మైసూరు సంస్థానవాసియగు సుబేదారు నారాయణరావు, ఆల్వార్ రాణివాసియగు హవల్దార్ గజేంద్రసింగు అయి. వీరు "ఆర్డర్ ఆఫ్ దిరెడ్ స్టార్" పతకములు పొందిరి

అఖిలభారత తెలుగుమున్సూరు కాపుమహాసభాధ్యక్షులైన బరోడా సంస్థానమునందు ఉన్నతోద్యోగము చేసినవారును, సుప్రసిద్ధాంధ్రులును అగు శ్రీ బాగన్న బాజీరావుల్ గారు మిాదటి సోమవారము నగరమునకు విచ్చేసిరి. హైదరాబాదు, సికింద్రాబాదులలో వీరి గౌరవార్థము గొప్పపొందు సభలు జరుపబడునని

విలేఖరులు గమనించండి

ముఖ్యముగా ఆంధ్రమహాసభ వార్తైన సూర్యాపేట, కరీంనగరు, భువనగిరి మున్నగు ప్రాంతాల ఆంధ్ర విలేఖకులు ధాన్యసంగ్రహణవార్తలు ఘాటుగా ఆరోపణలతో కూడినవిగా చాలాపెద్దవిగా పంపుతారు. అవన్నీ ప్రకటించితే వాటి వార్తలకే పత్రిక సరిపోతుంది ప్రకటించకుంటే వారి కాగ్రహముకలుగవచ్చును. అనుగ్రహించి విలేఖకులంతా సంగ్రహముగా ముఖ్యమైన వార్తలనే పంపవలెను. ధాన్యసంగ్రహణ వార్తలన్నీ విలేఖకుల పేరులతో ప్రకటింతుము ఇది గమనింపవలెను.

గో. ప. సం

"ఋత ప్రజ్ఞాధురీణ" ప్ర ఘ. వ. వారి మెప్పు

౩ మొహరం నాటి సుబేదక్షాకోలో ప్ర. ఘ. వ. నిజాంగారు బేగం బహదూరు మహర్షంగుగారినిగూర్చి యిట్లువ్రాసినారు: —

ఇదొక విచిత్ర సంఘటనము. ఇద్దరునూ (బహదూరుఖానుగారు అతనిభార్య) వివాహితజీవనము గడుపుచుండినను సుఖముగా జీవించుటే కాక ఇద్దరి గుణాలున్నూ భావాలున్నూ ఏకస్థాయిందైను కీర్తిశేషుడు ఈమాటలను కాదనియుండలేదు "జీవిత భాగస్వురాలు నా అదృష్టమువల్ల నాకు లభించినది ప్రతివిషయములోను నాతో ఏకీభవించుతుంది"

అయితే ఈదృశ్యము ప్రతిస్థలమందు కానరాదు. (అనగా ప్రతియింటిలో) ఇంకేమైనా అంటే వ్యవహారం తలక్రిందుగా కనిపించును. కారణమేమనగా ఈకాలములో ప్రాచ్యవిద్య ప్రాచీన మతవిద్యాకుటుంబాలలో మాయమౌతూఉంది. అందుచేత చెడ్డ ప్రభావము పడుచున్నది మొత్తానికి ఈభార్యాభర్తలకోసం తమహద్దుకొరకు అరుదైనదైయుండెను ఆమె భర్త మతవర్గసేవలు చేసినందువ అతని స్మరణ మతవర్గముల హృదయములందు మాయకుండాఉన్నది ముందునూ ఉండును ఇది దంపతులకు గర్వింపదగిన అంశము. నిస్సందేహము.

విషీ ప్రభుత్వ కేంద్రంలో మార్పు

జర్మనుల ఉత్తరువు ఫలితంగా

పారిసు అగస్టు ౬ —

విషీ[illegible] స్థావరాన్ని మార్పుతో కలిసి [illegible] విషీప్రభుత్వంవారిని జర్మన్ అధికారులు అజ్ఞాపించారని ఒక స్థానికవార్తా పత్రిక ప్రకటించింది నాన్సీకి కాని [illegible] మారవలసిందిగా జర్మన్ అధికారులు సూచించారట అబాల్ విట్టెల్ పట్టణాన్ని తాత్కాలిక రాజధానిగా చేసుకోడానికి నిర్ణయించుకున్నాడట-

సభలు

నిజాం ప్రభుత్వ ఆర్థికశాఖా మాత్యులైన గులాం మొహమ్మదుగారు అగస్టు ౧౫వ తేదీన సా॥ ౪ గంటలకు నిజాంకాలేజీ యూనియన్ లో ఉపన్యసించెదరు.

౧౧ అగస్టు శుక్రవారము ఉదయం ౧౦ గంటలకు జమ్రూద్ మహల్ టాకీసులో శ్రీమాన్ మక్దూం మొహియుద్దీన్ గారి అధ్యక్షతన ఒక బహిరంగసభ జరుగును ఇది "హిందూ ముస్లిం ఐక్యతా [illegible]

వింత వెలుగు

కాల్నా (బర్ద్వాన్) అగస్టు

కాల్నాలో గతశుక్రవారం రాత్రి ౭-౩ గంటలకు ఆకాశం పశ్చిమ భాగంలో విచిత్రమైన కాంతికనిపించింది. ఈకాంతి వాయువ్య దిశను బయలుదేరి నభోమండలం మీదికి ఎగబాకింది. ఈ కాంతినీలవర్ణంగా వున్నది దానిచుట్టూ కళ్ళను మిరుమిట్లు గొల్పేశ్వేత వర్ణ కాంతికూడాకనిపించింది

[illegible] సభ సంబంధించినసభ ఏర్పాటుచేసేవారు హైదరాబాదులోని కమ్యూనిస్టులు —

౧౩ అగస్టు (౨-౧౧-౫౩) ఆదివారం సా॥ ౬ గంటలకు సికింద్రాబాదులో మహిళామండలిలో శ్రీమాన్ రావినారాయణరెడ్డిగారి అధ్యక్షతన సభ జరుగగలదు.

[illegible]